# హంసధ్వని రాగము -వివిధ వాగ్గేయకారుల కృతులు-పరిశీలన

**వి. శిరీష, అకడెమిక్ కన్సల్టెంట్, సంగీత, నృత్య మరియు లలిత కళల విభాగము, తిరుపతి.**

**పత్ర సంగ్రహము:**

సంగీతంలో త్రిమూర్తులు అనగా త్యాగరాజు, ముద్దు స్వామి దీక్షితులు మరియు శ్యామశాస్త్రి మరియు ఎందరో వాగ్గేయకారులు కలరు. త్రిమూర్తుల కాలంనుంచి హంసధ్వని రాగాన్ని గమనించవచ్చు. ఎందుకనగా హంసధ్వని రాగాన్ని ప్రవేశ పెట్టిన వారు ముద్దుస్వామి దీక్షితుల వారి తండ్రి అయిన రామస్వామి దీక్షితులు[1]. కావున త్రిమూర్తుల కాలం నుంచి గమనించినట్లయితే ఈ రాగం లో ఏఏ సంగీత రచనలు కనిపిస్తాయో తెలుసుకోవచ్చు.

లక్ష్యము:

పరిశీలన అనేది సంగీతాన్ని మూడు రకాలుగా చేయవచ్చు. మొదటిది లక్ష్యము అనగా మనము ఏదైతే పాడుతున్నామో వాటి గురించి తెలియజేసేది, అనగా స్వరలిపి ఆధారంగా పరిశీలన చేయడము, ఇందులో రాగ త్రయోదశ లక్షణాలను తెలుసుకోవచ్చు. రెండవది, సాహిత్య పరిశీలన, ఇందులో సాహిత్యం ఎవరి గురించి ప్రస్తావించారు, సాహిత్య అర్థము, సాహిత్యం లో ఉపయోగించిన అలంకారికాలు, ఛందస్సు మరియు సాహిత్యమును ఎన్ని భాగాలుగా విభజించారో తెలుసుకోవచ్చు. మూడవది, లక్షణ గ్రంథాలు, ఇందులో లక్ష్యము గురించి లక్షణ పూర్వకంగా తెలుసుకోవచ్చు. ఈ మూడింటికి ఒకదానికొకటి సంబంధం కల్గి ఉంటుంది. ఈ పత్రము కొరకు ఎంచుకున్నది రెండవ పరిశీలన, అనగా ఒక రాగానికి సంబంధించిన వివిధ వాగ్గేయకారుల రచనల సాహిత్యం ఎవరి గురించి ప్రస్తావించబడినది, ఆ సాహిత్యం ఎన్ని భాగాలుగా విభజించబడినది అన్న విషయం పరిశీలన పూర్వకంగా తెలుసుకోబడుతుంది. ఇంకా చెప్పాలంటే హంసధ్వని రాగంలో రచనలు ఏ ఏ దేవతలను స్తుతించడానికి ఏ వాగ్గేయకారుడు ఎలా ఉపయోగించారో అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు మరియు ఎంతమంది హంసధ్వని రాగంలో కృతులను చేశారో అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు. అలాగే ఏ రచనలను ఈ రాగం, తాళంలో చేశారో కృతి అలంకారికాలను ఉపయోగించారా అన్న విషయాన్ని తెలుసుకోవడమే ఈ పత్రం యొక్క లక్ష్యము.

**కీలప పదాలు:** పల్లవి, అనుపల్లవి , చరణం, హంసధ్వని, వాగ్గేయకారుడు మరియు కృతి మొదలైనవి.

సాహిత్య సమీక్ష:

[1]ఈ విషయాన్ని “A bright start”అని చారులత మణి హంసధ్వని రాగం గురించి వ్రాయబడిన ఆర్టికల్ లో గమనించవచ్చు.

హిందూ పత్రికలో "A bright start"అని చారులత మణి హంసధ్వని రాగం గురించి, ఈ రాగాన్ని ఎవరు ప్రవేశపెట్టారు అనే అంశాలు చర్చించారు. ఇది మార్చి 8, 2013 లో ప్రచురింపబడినది. "The healing power of Raag Hamsadhwani" అని డా. శాంభవి దాస్ గారు వ్రాసిన ఆర్టికల్ medium.com లో ఆగస్టు 28 న ప్రచురితమైనది.ఇందులో ఈ రాగం వల్ల ప్రయోజనాలను వివరించారు.

పరిచయం: ముందుగా హంసధ్వని అనే రాగాన్ని ఏ లక్షణ గ్రంథాలలో తెలిపారు అన్న విషయానికొస్తే "రాగలక్షణము" వ్రాసిన ముద్దువెంకటమఖీ అనే లక్షణకారుడు మొదటగా తన లక్షణ గ్రంథంలో ప్రచురించినట్లు తెలుస్తున్నది. ఇది 18 వ శతాబ్ధం మొదటి భాగంలో లో నుంచి ఈ రాగం ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తున్నది.

"ఔడువే మధవర్జత్వాధ్వంసధ్వనిరిహేష్యతే"[2]

అనగా ఈ రాగంలో మధ్యమ, ధైవతలు వర్జ స్వరాలని చెప్పారు. అలానే సంగ్రహ చూడామణి వ్రాసిన గోవింద వీరు 1750-1800 శతాబ్ధంలో వ్రాయబడినది. ఇందులో

"హంసధ్వనిర్ధీర శంకరాభరణతధా|[3]
సన్యాసం సాంశకం చైవ సషడ్జగ్రహముచ్యతే|
ఆరోహేపీఆవరోహే చ మధవర్జం తథౌడువం |
సరిగాపపనీసాసా నిపగగరిరీససా||

అనగా హంసధ్వని అనే రాగము ధీరశంకరాభరణ రాగ జన్యము. షడ్జము న్యాస స్వరము, అంశము మరియు గ్రహ స్వరము. ఇందులో మధ్యమము మరియు ధైవతము ఆరోహణ మరియు అవరోహణ యందు వర్జ స్వరాలు. అందువల్ల ఔడవ రాగం అవుతుంది. 'సరిగాపపనీసాసా నిపగగరిరీససా' అని చెప్పబడి ఉన్నది.

మరియు రాగ లక్షణము అనే లక్షణ గ్రంథంలో స రి గ ప ని స స ని ప గ రి స అని ఇవ్వబడి ఉన్నది.

హంసధ్వని రాగంలో ఉన్న రచనలను ఏ వాగ్గేయకారులు ఎవరి గురించి వ్రాసారో తెలుసుకుని తర్వాత అందులో సాహిత్యం ఎన్ని భాగాలుగా విభజించారో అన్న విషయాన్ని తెలుసుకుందాము.

**విఘ్నేశ్వరుని పై వ్రాసిన వాగ్గేయకార రచనలు**

**1. త్యాగరాజ స్వామి:** ముందుగా త్రిమూర్తులలో ఒకరైన త్యాగరాజ స్వామి(1767-1847) హంసధ్వని రాగంలో చేసిన కృతులను గమనించినట్లయితే "అభీష్ట వరద శ్రీ మహా గణపతే" అనే ఆది తాళ కృతి తెలుగు లో వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కల్గి ఉంది.

[2]హేమరామనాథన్ వ్రాసిన రాగలక్షణ సంగ్రహంలో 521 వ పేజి నందు ఈ శ్లోకం చెప్పబడి ఉన్నది.

[3]హేమరామనాథన్ వ్రాసిన రాగలక్షణ సంగ్రహంలో 522 వ పేజి నందు ఈ శ్లోకం చెప్పబడి ఉన్నది.

**2. ముద్దుస్వామి దీక్షితులు:** త్రిమూర్తులలో రెండవ వారైన వీరు (మార్చి 24, 1775-అక్టోబర్ 21, 1835) "వాతాపి గణపతిం భజే" ఆది తాళంలో సంస్కృతమునందు రచించారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కల్గి మధ్యమకాల సాహిత్యం కల్గి ఉంది.

**3. మధురై జి. ఎస్. మణి:** (20 వ శతాబ్దం) వీరు "జయ జయ విజయ వినాయకం భజ జయ వర వల్లభం" అంటూ సంస్కృతంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలుగా రచన చేశారు. మరియు తమిళంలో "వాళ్వు మిగుత్తు వర వరం తరుబవసే వేళ ముఖత్తవనే" అని పై రెండు ఆది తాళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణాలుగా విభజింపబడినది.

**4. మహారాజపురం సంతానం:** (1928-1992) వీరు "సదాశివన్  మైందనే గజముఖనే" అనే ఆది తాళ కృతి తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణ భాగాలుగా కలదు.

**5. ఎస్. సావిత్రి:** (సంవత్సరం తెలియలేదు) వీరు "బాల గణపతి ఉన్ పదమలర్ పనిందేన్" అని ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా వ్రాయబడి ఉన్నది.

**6. ఎస్. వీరమణి అయ్యర్:** (1931-2005) వీరు "అఖిలలోక శక్తి వినాయకర్ అరుళ్ అవని పోట్రుమ్ భువనేశ్వరి"ఆది తాళంలోమరియు "అనాథ రక్షకనే ఆనై ముఖనే శరణం పరాలై" అనే ఆది తాళ కృతి,మరియు "ఆసి అరుళ్ వాయ్ అన్నై యైప్పొద కాశీ వినాయకనే" అనే ఆది తాళ కృతి, మూడు తమిళంలో వ్రాయబడి ఉన్నది. " అత్తాళ్ పుగాళ్ పాద ఆనై ముఖనేఅరుళ్" అనే ఆది తాళ కృతి , "గణపతి తునైఏ ఎన్డ్రుమ్ కరుణయంపది ముత్త వినాయక" , "నల్లరుళ్ సైదరుళ్ వళ్ళమై నాయక" అని ఆది తాళ కృతి,  పై కృతులన్నీ పల్లవి, అనుపల్లవి మరియు చరణము కల్గి, "పరవిప్పొడ అరుళ్వి మురుగన్ అరస" ఆది తాళంలో, "సిద్ధి వినాయకనే అరుళ్వై ఎన్డ్రుమ్ భక్తియుడనే" ఆది తాళంలో, "తరుపేంగై మరమాగి తళ్ళాడుమ్" అని ఆది తాళంలో, "తిరువడి తొళుడేనయ్యా గణేశ" ఆది తాళంలో, "తునై నీయే తునాయి వినాయకనే ఉందన్" అని ఆది తాళంలో, "వేద వినాయకనే ఉందన్ పాద మలర్ తాన్ తొళుదేన్" ఆది తాళంలో, పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**7. పాపనాశన్ శివన్ :** "మూలాధార మూర్తి గజముఖనే" ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా విభజించారు.

**8. రుక్మిణీ రమణీ:** వీరు " ఆనంద గణపతియే శరణం" ఆది తాళంలో గణపతిపై తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**9. రుక్మిణి శివకుమార్:** "రాగమాయాయి మోహన హంసధ్వనియిల్ మేఘమాయ్ ఉలగై" అనే తానవర్ణాన్ని వినాయకునిపై మిశ్రఏక తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండేటట్లు రాశారు.

**10. ఆర్. శ్రీనివాసన్:** "గజముఖనై పణి మనమే" అని రూపక తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**11. ఆర్. త్యాగరాజన్:** "వేల ముఖత్తోనై తోళుమ్ పెల్వి సెయ్యుం" అని ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంటుంది.

**12. సాయిదాసన్ (కె. నారాయణన్):** ఓం ఎన్రోర్ ఎళుత్తిల్ పాద పైత్తై" అని ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**13. ఎస్. కళ్యాణరామన్:**(జూన్ 2, 1930) "మంగళ వర గణపతి ఎంగలై " ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**14. సుబ్రమణ్య భారతీయార్:** (1882-1921) "అన్మావన గణపతియిన్ అరుళున్దు అక్కమ్" అని ఆది తాళంలో, మరియు "కర్పక వినాయక కడవులే శరణం" అని ఆది తాళంలో వ్రాసారు. ఈ రెండు తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**15. తులసీవనం:** (ఏప్రిల్ 23, 1939) "శర్మ విదాయక దేవ వినాయక" అని ఆది తాళంలో సంస్కృతంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

16. **అంబిక దాస:** అనే వాగ్గేయకారుడు "వినాయక నతఫల దాయక" అనే ఆది తాళ కృతిని తమిళ భాషలో విఘ్నేశ్వరుని పై రచించారు.

**17. మంగళం పల్లి బాల మురళీ కృష్ణ:** (1930-) వీరు "పాహి గనరాజమా మాం పాహి ప్రభో" అనే ఆది తాళ కృతిని వినాయకుని పైన రాశారు.

**18. డి. పట్టమ్మాళ్:** రచించిన "ఆనై ముకత్తరసే అభయం ఎన్నై" అనే ఆది తాళ కృతి  వినాయకుని పై రచించారు.

**19. ఈ. ఎస్. శంకర్ నారాయణ:** 'వల్లభేశ విఘ్నరాజ వరువాయ్' అనే కృతి ఆది తాళంలో విఘ్నేశ్వరుని పై రచించారు. ఈ కృతి పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉన్నది.

**20. దేశిక వినాయకం పిళ్లై:** (జులై 27 1876-సెప్టెంబర్ 26 1954) వీరికి కవిమణి అనే మరో పేరు కలదు. వీరు ' వనదనై శైవోమే, అనే కృతి ఆది తాళంలో విఘ్నేశ్వరుని పై తమిళంలో రచించారు.

**21. జి. ఎస్. బాలసుబ్రమణియం:** (1910-1965) "వర వల్లభ రమణ" అనే ఆది తాళ కృతి విఘ్నేశ్వరునిపై వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**22. గణపతి సచ్చిదానంద స్వామీజీ:** "అభిషేకం అభిషేకం పంచామృతాభిషేకం" అనే ఆది తాళ కీర్తనను వినాయకునిపై రచించారు, ఇందులో పల్లవి మరియు చరణ భాగాలను గమనించవచ్చు. అలానే "గణ గణ గణ గళ" అనే ఆది తాళ కీర్తన ను విఘ్నేశ్వరుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలుగా చేశారు. "గణ గణమునకు పతియైన" అనే ఆది తాళ కీర్తనను వినాయకునిపై తెలుగులో  రాశారు, ఇందులో పల్లవి, చరణాలు అనే భాగాలు కలవు.

**23. కె. జె. గోవిందరాజన్:** "చంద్రశేకర శంకరణ్" అనే ఆది తాళ కృతిని విఘ్నేశ్వరుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణ భాగాలతో రచించారు.

**24. కె. రామరాజ్:** (జూన్ 9, 1936) వీరు నేదునూరి కృష్ణమూర్తి గారి శిష్యులలో ఒకరు. వీరు "హంసధ్వని రసిక రంజన పరమ" అని ఆది తాళంలో విఘ్నేశ్వరుని పై తెలుగు భాషలో రచించారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**25. సి.ఎస్. కృష్ణస్వామి అయ్య:** (19 వ శతాబ్దం) వీరు ముత్తుస్వామి దీక్షితులను అనుసరించారు, ఎలాగంటే వీరు రచనలలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం భాగలతో పాటు సోల్కట్టు స్వరాన్ని చరణంలో దీక్షితుల వలె అనుసరించారు. వీరు "నమామి విఘ్న వినాయక నత శ్రీ పరిపాలక" అని ఆది తాళంలో విఘ్నేశ్వరుని పై రచించారు.

**26. లలిత దాసర్** (డిసెంబర్ 28, 1957) వీరు 150 పాటలు రాశారు, వాటికి ఛేంబయి వైద్యనాథ అయ్యర్ సంగీతాన్ని సమకూర్చారు. హంసధ్వని లో కూర్చిన రచన "గణపతియే నీయే గుణనిధియే ఎన్" అని ఆది తాళంలో గణపతి పై వ్రాసారు. ఇందులో పల్లవి మరియు అనుపల్లవి అనే భాగాలు కలవు.

**27. లక్ష్మీ కృష్ణ:** (1954) వీరు "పశుపతి బాల పరమహంసానంద పారాంకుశధర ప్రాణవాకార" అని ఆది తాళంలో విఘ్నేశ్వరుని పై తమిళ్ లో రచించారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు. అలానే "శక్తి గణపతే మాం పాహి సిద్ధి బుద్ధి దేవి" అని రూపక తాళంలో తమిళంలో విఘ్నేశ్వరుని పై రచించారు.

**28. లలిత వెంకట్రామన్:** "మూలాధార గణపతే సురపతే" అని ఆది తాళంలో తమిళంలో వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగలున్నవి.

**29. మలపై చిదంబర భారతి:** (18 వ శతాబ్దం) వీరు "పాహి పాహి బాల గణపతే భవసుత గుణానిధే" అని రూపక తాళంలో సంస్కృతంలో వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలు కలవు.

**30. ఎం. డి. రామనాథన్:** (మే 19, 1923-ఏప్రిల్ 27, 1984) వీరు "గజవదన మాం పాహి గౌరి తనయ సతతం" అని రూపక తాళంలో సంస్కృతంలో విఘ్నేశ్వరుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలుగా విభజింపబడినది. అనుపల్లవిలో సోల్కట్టు స్వరాన్ని స్వరపరచారు.

**31. మంగళం గణపతి:** వీరు "గౌరి సుతం శ్రీ గణేశం మౌని తనయం స్మరామ్యహం" అని ఆది తాళంలో సంస్కృతంలో విఘ్నేశ్వరుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణం అను భాగాలుగా రచన చేశారు. మరియు "జగమ్ పుగళ్ దేవన్ వినాయకన్ అవాన్ జ్ఞాన సాగరన్" అని ఆది తాళంలో తమిళంలో విఘ్నేశ్వరునిపై పల్లవి, అనుపల్లవి మరియు చరణంలో మధ్యమకాల సాహిత్యమును రచించారు. మరియు సంస్కృతంలో "సూర్య గణ వినుతమ్" అని ఆది తాళంలో విఘ్నేశ్వరుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణంలో మధ్యమకాల సాహిత్యం ఉండేటట్లు వ్రాసారు.

**32. మన్నార్ గుడి సాంబశివ అయ్యర్:** (1912-2004) వీరినే సాంబశివ భాగవతార్ అంటారు. వీరు "ఏకదంతం ఆశ్రయేహం సతతం వరదం" అంటూ రూపక తాళంలో సంస్కృత భాషలో రచించారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**33. మైసూర్ వాసుదేవాచార్య:** “వందే అనిశం అహం వారణ వదనం” మొదలయ్యే కృతి ఆది తాళంలో విఘ్నేశ్వరునిపై సంస్కృతంలో రచించారు. ఇందు పల్లవి, అనుపల్లవి మరియు చరణ భాగాలు కలవు.

**34. శరవనభవనంద:** వీరు “నాళుమ్ కాత్తరుళ్వాయ్ తిరు నాగయిక్కారోణ వినాయకనే” అని ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అను భాగాలు కల్గి ఉన్నది.

**సరస్వతి దేవిపై వ్రాయబడియన రచనలు**

**1. గణపతి సచ్చిదానంద స్వామీజీ:** వీరు “దేవీం వాణీం మానస సమరత దేవీం” అనే ఆది తాళ కృతిని సరస్వతి దేవి పై వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**నరసింహస్వామిపైన కల్గిన రచనలు**

**1. ఎస్. ఆధవముధాచార్:** “లక్ష్మీ నృసింహం శరణం ప్రపద్యే” అని ఆది తాళంలో సంస్కృతంలో వ్రాయబడియండి.ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**2. సెందిల్ నాథన్:** “ప్రణవ పొరులే ఓం ఎనుమ్” చాపు తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**3. స్వర్ణ వెంకటేశ దీక్షితార్:** (20 వ శతాబ్ధం )“కావా గజముఖ కనవిలుమ్” అని ఆది తాళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది, ఈ చరణం రెండు పాదాలు ఒక్కో నడలో తాళం నడుస్తున్నది

**రాముల వారి పై వ్రాసిన వాగ్గేయకార రచనలు**

**1. త్యాగరాజ స్వామి :**“రఘు నాయక నీ పాదయుగ”అనే కృతి దేశాది తాళం లో తెలుగు భాషలో రాములవారిపైన రచించారు. మరియు “శ్రీ రఘుకులమందు బుట్టి నీవు”దేశాది తాళం లోనూ తెలుగు భాషలో రాములవారిపైన రచించారు. ఈ త్యాగరాజ స్వామి కృతులను గమనించినట్లయితే ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కల్గి ఉంది.

**2. మైసూర్ సదాశివ రావు:** (1800-1870) వీరు “శ్రీ రామాభి రామ నాదు చిత్తంబు నీ పాద” అని ఆది తాళంలో తెలుగులో వ్రాసారు. ఇందు పల్లవి, బహు చరణాలు కలవు.

**3. పట్నం సుబ్రమణ్య అయ్యర్:** (1845-జులై 31,1902) “మరచేది న్యాయమా రామ” అంటూ ఆది తాళంలో తెలుగు లో పల్లవి, అనుపల్లవి మరియు చరణ భాగాలుగా కల్గి ఉంది.

**4. గోవిందాచార్య:** (17-18 వ శతాబ్ధం) వ్రాసిన లక్షణ గీతాల్లో ఒకటైన “ ఆ రే రే దక్షిణ” త్రిపుట తాళంలో సంస్కృతంలో రచించబడి ఉన్నది. వీరు రాముని స్తుతిస్తూ రాగ లక్షణాన్ని సాహిత్యం ద్వారా వివరించారు. వీటికి పల్లవి, అనుపల్లవి అనే భాగాలు కనిపించదు.

**5. కె. ఎస్. శ్రీనివాసన్:** గారు “రామచంద్రం భావఏహం రఘుకుల జలనిధి సోమం” అంటూ ఆది తాళములో రాములవారిని స్తుతిస్తూ వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు. సంస్కృత భాషలో రచన కలదు.

**6. వీణై శేష ఐయ్యర్:** "భావయే శ్రీ రఘురామం రవికుల తిలకం" సంస్కృతంలో తానవర్ణం ఆది తాళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి సాహిత్యం రాములవారిపై వ్రాసారు.

**లక్ష్మీ దేవి పైన వ్రాసిన రచనలు**

**1. స్వాతి తిరునాళ్:** రచనలలో 'పాహి శ్రీ పతే' అనే కృతి ఆది తాళంలో రచించబడి ఉన్నది. ఇందులో లక్ష్మీ దేవి గురుంచి చెప్పబడినది.

**2. టి. కృష్ణమాచార్య మరియు రాఘవాచార్య:** "శ్రీ వాసవ లక్ష్మీచ సేవేహం" రూపక తాళంలో సంస్కృతంలో లక్ష్మీ దేవి పై పల్లవి, అనుపల్లవి మరియు చరణంతో కూడి ఈ చరణానికి చిట్ట స్వరం ఉంది.

3. **లలిత వెంకట్రామన్:** "సెన్ తామరై మలర్మీదు అమర్న్దిరుక్కుమ్" అని ఆది తాళంలో లక్ష్మీ దేవి పై తమిళంలో వ్రాసారు. వీటికి పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు.

**శివునిపై వ్రాయబడిన రచనలు**

**1. అంబి శాస్త్రి:** అనల సుధాకర రవి లోచన అనే కృతి రూపక తాళంలో శివుని పైన రచించారు.

**2. పాపనాశన్ శివన్:** "గర్భావాసం అరియాద కడవులే" అని ఆది తాళంలో తమిళంలో శివునిపై పల్లవి, అనుపల్లవి మరియు చరణము గా విభజించారు.

**3. రుక్మిణీ రమణీ:** "అన్నై కల్పకం అన్బుడన్ అరుగిరందు" ఆది తాళంలో శివునిపై తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలను కల్గి ఉండేటట్లు వ్రాసారు.

**4. శుద్ధానంద భారతి:** మరియు " చిత్తం ఎప్పడి అప్పడియే శైగువాయ్ శివనే ఉన్" అని రూపక తాళంలో శివుని స్తుతిస్తూ తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండునట్లు రాశారు.

**5. సుందరజ(పార్వతి శ్రీనివాసన్):** "సుగంధి కుంతలామ్బా సామెత శరణం శివ" అని రూపక తాళంలో శివుని పైన పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**6. టి. శింగరాచార్యులు:** "పలుకవదేమి నాతో పరమపావన నామ" అని ఆది తాళంలో తెలుగులో శివుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండునట్లు వ్రాసారు.

**పార్వతి దేవి పై వ్రాయబడిన రచనలు**

**1.కె. పొన్నయ్య పిళ్లై:** (1888). వీరు ముత్తుస్వామి దీక్షితులవారి ప్రశిష్యులలో ఒకరు. వీరు "సంగత్తమిళ్ మూన్డ్రుమ్ తా శంకరి బాలా" అంటూ ఆది తాళంలో అమ్మవారిపైన వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలుగా, తమిళ భాషలో రచన చేశారు.

**2. గణపతి సచ్చిదానంద స్వామీజీ:** "ఇంపదవేద్యే నమోస్తుతే" అని ఆది తాళ కీర్తనను అమ్మవారిపై కన్నడ బాషలో వ్రాసారు. "ప్రయాగ మాధవేశ్వరీమ్" అని ఆది తాళంలో అమ్మవారిపై పల్లవి మరియు చరణ భాగాలుగా రచించారు.

**3. లలిత వెంకట్రామన్** (1909-1992) వీరు "అన్నైయ్యే ఉన్నైయ్యే శరణ్ అడైన్దోం" అని ఆది తాళంలో కామాక్షి దేవి పై వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు. మరియు

"అరుళ్ పెరువోమ్ ఎండ్రూం అనగైయార్కణ్ణియే" అంటూ ఆది తాళంలో తమిళంలో పార్వతి దేవి పై వ్రాసారు.. అలాగే "అరుళ్ తరావా నీ హంస వాహిని" అంటూ ఆది తాళంలో తమిళంలో పార్వతి దేవి పై వ్రాసారు. మరియు "మంగళ గౌరి ఉన్ మలప్పదం గతియే" అంటూ పార్వతి అమ్మవారిపై తమిళ్ లో వ్రాసారు. పై రచనల నందు పల్లవి, అనుపల్లవి మరియు చరణాలు అనే భాగాలు కలవు.

**4. కృష్ణ శర్మ:** వీరు " కామాక్షి కమల లోచని సకల కళా విలాసిని" అని ఆది తాళంలో కామాక్షి దేవి పై సంస్కృత భాషలో వ్రాసారు తాన వర్ణ రూపంలో రచించారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**5. మదురై శ్రీనివాసన్:**"కరుణయి శైపై కర్పగ తాయే కళలినై" అంటూ పార్వతి అమ్మవారిపై మిశ్ర ఆది తాళంలో తాన వర్ణాన్ని రచించారు.ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కలదు.

**6. ఎస్. సావిత్రి:** (సంవత్సరం తెలియలేదు) వీరు " ఐంకార హ్రీంకార తత్తువమే" అని ఆది తాళంలో తమిళంలో అమ్మవారిని స్తుతిస్తూ పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా విభజించబడినది. మరియు "కళ్యాణ గుణవతి హే భగవతి" అంటూ ఆది తాళంలో తమిళంలో పార్వతి అమ్మవారి పై పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా కల్గి ఉన్నది. మరియు "వందవతరిత్తానే వందవతరిత్తానే" ఇది పార్వతి అమ్మవారి పై ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా పేర్కొనబడి ఉన్నది.

**7. పాపనాశన్ శివన్:** "నంబినదు కుట్రామ నాయడిమై నన్మయి" తమిళంలో ఆది తాళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా విభజించారు. "పరాశక్తి జననీ ఏమై పరిపాలనైపురి" అని ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణ భాగాలుగా వ్రాసారు. పై రెండు పార్వతి అమ్మవారిపై వ్రాయబడి ఉన్నది.

**8. ముత్తుస్వామి కవి:** "కోపం ఆగాదమ్మ" అని చాపు తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలతో అమ్మవారిని ఉద్దేశించి వ్రాసారు.

**కృష్ణుని పై వ్రాయబడిన రచనలు**

**1. అంభుజం కృష్ణ:** వీరు "ఆడియ సేవాడి తేద్దీప్ ఫణిందేన అంజనా వణ్ణ" అనే కృతి ఝంపె తాళంలో తమిళ భాషలో కృష్ణుని పైన రచింపబడినది.

**2. మైసూర్ వాసుదేవాచార్య:** వీరు "పాలయాశు పద్మనాభ నీల దేహ పాలితేభ" అనే రూపక తాళ కృతిని కృష్ణుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణము అందులో మధ్యమకాల సాహిత్యం ఉండేటట్లు సంస్కృతంలో రచించారు.

**3.రుక్మిణీ రమణీ:** "రుక్మిణీనాథ రిగ వేద సారా" అని ఆది తాళంలో కృష్ణునిపై పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఇందులోనే మధ్యమకాలం ఉండేటట్లు కూర్చారు.

**4. శాంత రాధాకృష్ణన్:** "కృప మహిమలు పొగడ తరమా చిన్ని కృష్ణయ్య" అని ఆది తాళంలో తెలుగులో కృష్ణుని పై పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలు కల్గి ఉన్నది.

**5. టి. కృష్ణమాచార్య మరియు రాఘవాచార్య:** "సామి నే జేసిన దోషమెంచక నీవు క్షమించి" అని ఖండ త్రిపుట లో తెలుగులో పల్లవి, అనుపల్లవి మరియు చరణంతో కూడి చరణం లో చిట్ట స్వరము తో కృష్ణుని పై కల్గి ఉంది.

**6. తిరువొత్తియూర్ త్యాగయ్య:** (1845-1917) "చెంత దీర్చి నన్ను బ్రోచుటకు చింత ఏలయ్యా కృష్ణయ్య" అని ఆది తాళంలో కృష్ణుని పై తెలుగులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండునట్లు వ్రాసారు.

**విష్ణువు పై వ్రాయబడిన రచనలు**

**1. అబ్రహం పండితర్:**"శ్రీ దేవ సుతన్ ఎండ్రు వందు టింగు తీర్థమిట్ట" అనే తమిళ భాషలో ఏక తాళంలో రచించిన ఈ కృతి విష్ణువుని స్తుతిస్తూ వ్రాయబడిన కృతి.

**2. పట్నం సుబ్రమణ్య అయ్యర్:** వీరు "మనసు కరుగదేమి శ్రీ మానినీ మనోహర" అని రూపక తాళంలో తెలుగులో విష్ణుమూర్తిని ఉదాహరణలతో స్మరిస్తూ పల్లవి, అనుపల్లవి మరియు చరణ భాగాలుగా వ్రాసారు.

**కుమారస్వామి పై వ్రాయబడిన రచనలు**

**1. కోవై సుబ్రి:** (1898) వీరు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నవారు. వీరు చాలా భక్తి పాటలను రచించారు. అందులో హంసధ్వని లో "వడప్పళణి తమిళ్ వడివేల్ మురుగన్" అంటూ ఆది తాళంలో కుమార స్వామి పై తమిళంలో వ్రాసారు. మరియు "కరుణై కడలాగుం మురుగన్ ఇరుక్కయిల్" అని ఆది తాళంలో కుమార స్వామి పై తమిళంలో రచించారు. వీరి పాటలలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలున్నవి. అలానే "అరుళ్ పురియాయే ఆడియేనుయ్యవే కరుణాకరనే" అని ఆది తాళంలో కుమార స్వామి పై తమిళంలో రచించారు.

**2. లలిత వెంకట్రామన్:** "ఓం ఎనుమ్ ఎరుత్తిల్ ఉరు అమాయిందవనే" అని ఆది తాళంలో కుమార స్వామిపై తమిళ్లో వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**3. ఎస్. వీరమణి అయ్యర్:** "ప్రణవనే అరుళ్వై కొక్కువిల్లూర్ శరవణభవన్ పదం" ఆది తాళంలో తమిళ్లో కుమార స్వామి పై వ్రాయబడి పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉన్నవి.

**4. పాపనాశన్ శివన్:** "కాపాలీ కరుణై నిధి" అని ఆది తాళంలో కుమారస్వామి గురించి పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలతో వ్రాయబడి ఉంది.

**5. రాజీ కృష్ణన్:** వీరు "కురాయి తీర్పాన్ గుహన్ కొంజుమ్" అంటూ ఆది తాళంలో తమిళంలో కుమార స్వామిపై పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండునట్లు రచించారు.

**6. రామలింగస్వామి:** "మున్నవనే సిరియేనాన్ శిరిదుమ్" అని ఆది తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి పార్వతి అమ్మవారిపై వ్రాసారు.

**7. ఆర్. పార్థసారథి అయ్యంగార్:** "తీరుమైలాపూరి ఆదికేశవా తిరువడి" ఆది తాళంలో కుమారస్వామిపై పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉండేటట్లు వ్రాసారు.

**కనకదుర్గ దేవి పై వ్రాయబడిన రచనలు**

**1. ఎస్. వీరమణి అయ్యర్:**"ఊళ్ళమదిల్ వీరముం ఉణర్చియిలే" తిశ్ర ఆది తాళంలో కనకదుర్గ అమ్మవారిపై తమిళ్లో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉన్నవి.

**రంగనాథస్వామిపైన వ్రాయబడిన రచనలు**

**1. నెరుర్ శ్రీనివాసాచార్:** (20 వ శతాబ్ధం)వీరు "రంగనాయక శ్రిత రక్షక శ్రీ" అనే ఆది తాళ కృతి తమిళంలో పల్లవి,అనుపల్లవి మరియు చరణ భాగాలుగా శ్రీ రంగనాథ స్వామి పై వ్రాయబడి ఉన్నది.

**వేంకటేశ్వరుని పై వ్రాయబడిన రచనలు**

**1. శ్రీమతి పద్మ వీరరాఘవన్:** కె. వి. నారాయణ స్వామి గారి శిష్యులలో ఒకరైన వీరు గొప్ప వీణ విద్వాంసురాలు. "మంగళమే నిరాయిందయి మణివణ్ణా" అంటూ ఆది తాళంలో వేంకటేశ్వరుని పై మంగళం వ్రాసారు. మరియు "నినైక్క నినైక్క ఇనిక్కుమ్" అంటూ ఆది తాళంలో వేంకటేశ్వరుని పై వ్రాసారు. పై రెండు కృతలు తమిళంలో పల్లవి, ,అనుపల్లవి మరియు చరణం కల్గి ఉన్నది.

**2. ఆర్. పార్థసారధి అయ్యంగార్:** "ఉళ్ళం కవర్ణిడుమ్ మణివణ్ణ" ఆది తాళంలో తమిళంలో వేంకటేశ్వరుని పైన పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**అయ్యప్ప స్వామి పై వ్రాయబడిన రచనలు**

**1. రుక్మిణీ రమణీ:** "శబరి మలై ఉర్రైన్ద సాస్తావే ఎంగళ్" అని ఆది తాళంలో తమిళంలో అయ్యప్ప స్వామిపై పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండేటట్లు వ్రాసారు.

**2. ఆర్. త్యైగరాజన్:** "వేల ముఖత్తోనై తోళుమ్ వెళ్వి సెయ్యుం" అని ఆది తాళంలో అయ్యప్ప స్వామిపై పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండునట్లు తమిళంలో వ్రాసారు.

**సామాజిక విలువలను తెలియజేసే రచనలు**

**1. అచ్యుతదాసర్:** వీరు తమిళ మరియు సంస్కృత భాషలలో రచనలు చేశారు. అగముఖ సుఖం ఇందిడై పరమ జ్యోతియే అను కృతిని రూపక తాళంలో రచించారు. సాధారణం గా సమాజాన్ని గురించి చర్చించారు.

**2. డి. పట్టమ్మాళ్:**"అరసవాళ్ విద్దైయాసాన్ ఏనాది నాతనుదాన్ అతి సూరన్" సామాజిక ధోరణిలో ఖండ చాపు తాళంలో వ్రాసారు.

**3. గోపాలకృష్ణ భారతీయార్:** (1810)ఒరుతరం అఫిలుమ్ అని ఆది తాళంలో శివుని పై రచించారు. ఈ కృతి పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలుగా విభజింపబడి వున్నాయి. మరియు మరొక కృతి "సాట్రే విలకియిరుం" రూపక తాళంలో దేవుని పై కాకుండా సామాజిక దృక్పధంతో రచించారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కల్గి ఉన్నది.

4. కోటీశ్వర అయ్యర్ (జనవరి-1870- అక్టోబర్-21-1936) వీరు "వారణ ముఖవా" అంటూ రూపక తాళంలో తమిళంలో రచించారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగలున్నాయి ఇది సామాజిక దృక్కోణంలో ఉంది.

**5. కె. యస్. కృష్ణమూర్తి** (డిసంబర్, 1928) వీరు "ఆది పరంపొరుళే అఖిలాండ కోటి అనైత్తుమ్" ఆది తాళంలో తమిళంలో సాధారణంగా వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కలవు.

**6. పాపనాశన్ శివన్:** (సెప్టెంబర్ 26, 1890-అక్టోబర్ 1, 1973) వీరు కృతులతో పాటు జనాన్ని జాగృతి చేసే పాటలు, దేశభక్తి పాటలు రాశారు. సామాజిక పరమైన పాటలుగా చెప్పవచ్చు. భాగంగా వీరు "గాంధీజీయాయ్తె వందవతరిత్త కణ్ణన్ మలరడి" ఆది తాళంలో తమిళ్లో పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా విభజించదినది. "సా సపా నటోణిప్ప సాగారోపమ ప్రబా" అంటూ రూపక తాళంలో సంగీత పరమైన పాటగా పల్లవి, అనుపల్లవి మరియు చరణం గా కల్గి ఉంది.

**7. సుబ్రమణ్య భారతీయార్:** "ఎల్లామాగయిక్కలందు నిరైందపిన్" ఆది తాళంలో తమిళంలో సాంఘిక పరమైన పాటల్లో ఇది ఒకరి. ఇందులో పల్లవి మరియు బహు చరణాలు కలవు.

**8. రాజ్యం సీతారామ్:** "ఇందియత్తైక్కు మణిముడి సుత్తిడుమ్" అని రూపక తాళంలో కన్యల గురించి అనగా సాంఘికపరమైనదిగా తమిళంలో పల్లవి మరియు బహు చరణాలతో కలదు. "వాజ్వ పయన్ పెర వాజ్వోమ్ మణ్ణినిల్ ఎణ్ణిలప్" ఆది తాళంలోసాంఘిక పరమైన విలువలతో కూడిన రచన. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**9. శుద్ధానంద భారతి:** "అరుళ్ పురివాయి కరుణై ఆరుయిర్ అనైత్తుమ్" అని ఆది తాళంలో సాంఘిక పరమైనదిగా పల్లవి, అనుపల్లవి మరియు చరణం ఉండేటట్లు వ్రాసారు. "భారత శక్తి సత్తియ జ్యోతి పారినై" అని తిశ్ర ఏక తాళంలో తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంటుంది. మరియు "భరత శక్తి సత్తియ జ్యోతి పారిణయి మాత్రూం" అంటూ తిశ్ర ఏకంలో దేశభక్తిని చాటే ఈ పాట పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**10. ఎస్. రామనాథన్:** "మనది రంగి కావాయో మా" ఇది రూపక తాళంలో తమిళంలో సాంఘికపరమైన సాహిత్యము కల్గి పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**11. టి.ఎ. ధన పాండియన్:** "తమిళాళే ఇసై పాడువోమ్ యింబత్-తమిళాలే" అని ఆది తాళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి సామాజిక పరమైనదిగా తమిళంలో వ్రాయబడి ఉన్నది.

**12. టి. లక్ష్మణ పిళ్లై:** "ఇంద ఉడలం ఎడుత్తిన్ద నాళ్ వరై ఎదు" చాపు తాళంలో సామాజిక పరమైనదిగా పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలతో తమిళంలో వ్రాయబడి ఉంది. మరియు "ఉట్రునైప్పార్ ఉరుతిందా ఉన్మయి ఉనర్న్దకొళ్" అని ఆది తాళంలో తమిళంలో సామాజిక దృక్పథంలో పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలతో వ్రాసారు.

**13. టి. ఆర్. వైదీశ్వరస్:** "కాట్రదుమ్ సమయత్తు ఉదవిడాదాయిన్" అని ఆది తాళంలో తమిళంలో సామాజిక పరమైన సందేశాన్ని ఇస్తూ ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉంది.

**14. వేదనాయకం పిళ్లై:** "ఇని ఆగిలుం మనమే అయ్యనయి" అని ఆది తాళంలో తమిళంలో సామాజిక పరమైన సాహిత్యం కల్గి పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలను కల్గి ఉంది. మరియు "జ్ఞానోదయ వరం అరుళే" ఆది తాళంలో తమిళంలో సామాజిక పరమైన అందులోనూ వైరాగ్యాన్ని తెలియజేసేటటువంటి పాట. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు బహు చరణాలను కలలగి ఉంది.

**15. పెరియా సామి తోరస్:** (సెప్టెంబర్ 26, 1908-జనవరి 20, 1987) చాలామటుకు వాగ్గేయకారులు ఈ రాగంలో కృతులు రాస్తే వీరు తిల్లానా ను చతురస్ర ఝంపె తాళంలో తమిళంలో వ్రాసారు.ఇందు పల్లవి, అనుపల్లవి మరియు చరణం వ్రాసారు.

**16. ఎస్. వీరమణి అయ్యర్:** "ఇత్తనై అవమదిప్ప సిరు ప్పయలే" అనే ఆది తాళ కృతి తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు ఒక చరణమును కల్గి ఉంది. "కడంబనాయి పణి నెంజే ఎన్రుంనడంబయిల్ మయిల్మీసై" అని ఆది తాళంలో తమిళంలో వ్రాసారు. "కాడురువి మేడురువి మేవి పండి ఉడురువిప్పాయుమ్" అని ఖండగతి తాళంలో తమిళంలో వ్రాసారు. "కారానై ముఖనే అరుళ్వై" అని ఆది తాళంలో తమిళం లో వ్రాసారు. "కురియ ముళ్లయి పిన్నియ ముడియాయి" అని ఆది తాళంలో ఒక అమ్మాయి గురించి తమిళంలో వ్రాయబడి ఉన్నది. "విన్నరసుమిగ అన్మయిలే ఏన విళంబి అరివిత్తార్" అని ఆది తాళంలో సమాజ జాగృతిని తెలియజే విధంగా, పై కృతులన్నీ పల్లవి, అనుపల్లవి మరియు చరణం కల్గి ఉన్నవి.

**శృంగారపరంగా వ్రాయబడిన రచనలు**

**1. ఆకు మాడుగుల మానంబుచావడి వెంకటసుబ్బయ్యర్:**(19 వ శతాబ్దం) వీరు త్యాగరాజ స్వామి గారి శిష్యులలో ఒకరు. వీరు ఈ రాగంలో వర్ణము " జలజాక్ష నిన్నెడబాసి"అని ఆది తాళంలో తెలుగులో వ్రాసారు. ఇందులో పల్లవి, అనుపల్లవి మరియు చరణము కలదు. శృంగారపరంగా వ్రాసారు.

**2. అరసి (రాజీ కృష్ణన్):** వీరు "తీరప్పాన్ గుహన్ కొంజుం మొరీ పేసి" అనే కృతి ఆది తాళంలో తమిళ భాషలో శృంగారపరంగా రచించబడినది.

**శనీశ్వరుని పై వ్రాయబడ్డ రచనలు**

**1. సాయిదాసస్(కె. నారాయణస్):** "శంకర నారాయణ స్వరూపిణి" అని ఆది తాళంలో శనీశ్వరుని పై తమిళంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం అనే భాగాలు కల్గి ఉంది.

**రామానుజులవారిపై వ్రాయబడిన రచనలు**

**1. టి. కృష్ణమాచార్య మరియు రాఘువాచార్య:** మరియు వీరు రామానుజులపైన "సరి వెంకట రామానుజ గురుం" అని రూపక తాళంలో సంస్కృతంలో పల్లవి, అనుపల్లవి మరియు చరణం, ఈ చరణంలోనూ చిట్ట స్వరమును కూర్చారు.

**సాహిత్యరహితమైన రచనలు**

**1. మధురై. ఎస్. కృష్ణన్:** (అక్టోబర్ 31, 1928-2005) వీరు జతిస్వరాన్ని ఈ రాగంలో రూపక తాళంలో వ్రాసారు, ఇందులో పల్లవి, పలు చరణాలుగా వ్రాయబడి ఉన్నది.

**సూర్యుని పై వ్రాయబడిన రచనలు**

**1. స్వర్ణ వెంకటేశ దీక్షితార్:** (20 వ శతాబ్దం)"పేళ ముఖసై నీ వేండువాయ్ మనమే" అని ఆది తాళంలో సూర్యుని పై పల్లవి, అనుపల్లవి మరియు చరణం భాగాలు కల్గి తమిళంలో వ్రాయబడి ఉన్నది.

**పైన పేర్కొన్న వివిధ వాగ్గేయకారుల రచనలలో పరిశీలించిన విషయాలు:**

**1. ఎంతమంది వాగ్గేయకారులు ఏ దైవంపై వ్రాసారు అన్న విషయం** తెలుసుకోవచ్చు:

- గణపతి పై 34 మంది వాగ్గేయకారులు, సరస్వతి దేవి పై ఒకరు, నరసింహ స్వామి పై ముగ్గురూ, రాములవారిపైన 6 మంది వాగ్గేయకారులు, లక్ష్మీ దేవి పై ముగ్గురు, శివుని పై 6 మంది, పార్వతి దేవి పై 8 మంది వాగ్గేయకారులు, కృష్ణునిపై 6 మంది, విష్ణువు పై 2, కుమారస్వామి పై 7 మంది, కనక దుర్గ పై ఒకరు, రంగనాథ స్వామి పై ఒకరు, వేంకటేశ్వర స్వామిపై ఇద్దరు, అయ్యప్ప స్వామిపై ఇద్దరు వాగ్గేయకారులు, శనీశ్వరునిపై ఒకరు, రామనుజునిపై ఒకరు మరియు సూర్యుని పై ఒకరు వ్రాసారు.

**2. ఏ తాళాలలోరచించారో ఏ వాగ్గేయకారులు వ్రాసారో తెలుసుకోవచ్చు:**

- ఏక తాళంలో రచించిన వాగ్గేయకారులు: అబ్రహం పండితార్(1), శుద్ధానంద భారతి(2) మరియు రుక్మిణీ శివకుమార్ (మిశ్ర ఏక).
- రూపక తాళంలో రచించిన వాగ్గేయకారులు: ఆర్. శ్రీనివాసన్(1), లక్ష్మీ కృష్ణ(1),మలపై చిదంబర భారతి(1), ఎం. డి. రామనాథన్(1), మన్నార్ గుడి సాంబశివ అయ్యర్ (1), టి. కృష్ణమాచార్య మరియు రాఘువాచార్య(2), అంబి శాస్త్రి (1), శుద్ధానంద భారతి (1), సుందరజ(1), మైసూర్ వాసుదేవచార్య(1), పట్నం సుబ్రమణ్య అయ్యర్ (1), అచ్యుత దాసర్ (1), గోపాలకృష్ణ భారతీయార్ (1), కోటీశ్వర అయ్యర్ (1), పాపనాశన్ శివన్(1),రాజ్యం సీతారాం(1), ఎన్. రామనాథన్ (1) మరియు మధురై ఎన్.కృష్ణన్ (1).
- ఆది తాళంలో రచించిన వాగ్గేయకారులు: త్యాగరాజ స్వామి(1), ముద్దుస్వామి దీక్షితులు(1), మధురై జి. ఎస్. మణి(2), మహారాజపురం సంతానం(1), ఎన్. సావిత్రి(4), ఎన్. వీరమణి

అయ్యర్(19), పాపనాశన్ శివన్(6), రుక్మిణీ రమణీ(4), ఆర్. త్యాగరాజన్(1), సాయిదాసన్ (కె. నారాయణన్)(2), ఎస్. కళ్యాణరామన్(1), సుబ్రమణ్య భారతీయార్(3), అంబిక దాస(1), మంగళం పల్లి బాల మురళీ కృష్ణ(1), డి. పట్టమ్మాళ్(1), ఈ. ఎస్. శంకర్ నారాయణ(1), దేశిక వినాయకం పిళ్లై(1), జి. ఎన్. బాలసుబ్రమణియం(1), గణపతి సచ్చిదానంద స్వామీజీ(4), కె. జె. గోవిందరాజన్(1), కె. రామరాజ్(1), సి.ఎస్. కృష్ణస్వామి అయ్య(1), లలిత దాసర్(1), లక్ష్మీ కృష్ణ(1), లలిత వెంకట్రామన్(7), మంగళం గణపతి(3), మైసూర్ వాసుదేవాచార్య(1), శరవనభవనంద(1), ఎన్.ఆధవముదాచార్(1), మైసూర్ సదాశివరావ్(1), పట్నం సుబ్రమణ్య అయ్యర్(1), వీణై శేష అయ్యర్(1), స్వాతి తిరునాళ్(1), టి. శింగరాచార్యులు(1), పొన్నయ్య పిళ్ళై(1), కృష్ణ శర్మ(1), మదురై శ్రీనివాసన్(1), శాంతా రాధాకృష్ణన్(1), తిరువొత్తియూర్ త్యాగయ్య(1), కోవై సుబ్రి(3), రామలింగ స్వామి(1), ఆర్. పార్థసారధి అయ్యంగార్(2), నేరూర్ శ్రీనివాసాచార్(1), శ్రీమతి పద్మ విరరాఘువన్(2), ఆర్. త్యైగరాజన్(1), గోపాల కృష్ణ భారతీయార్(1), కె. యస్. కృష్ణమూర్తి(1), రాజ్యం సీతారాం(1), శుద్ధానందభారతి(1), టి.ఎ. ధనపాండియన్(1), టి. లక్ష్మణ పిళ్ళై(1), టి. ఆర్. వైదీశ్వరన్(1), వేదనాయకం పిళ్ళై(2), ఆకు మాడుగుల మానంబుచావడి వెంకట సుబ్బయ్యర్(1).

- త్రిపుట తాళంలో గోవిందాచార్య లక్షణ గీతం వ్రాసారు. చాపు తాళంలో ముత్తుస్వామి కవి కృతి చేశారు. ఝుంపె తాళంలో అంభుజం కృష్ణ వ్రాసారు. ఖండ త్రిపుట లో టి. కృష్ణమాచార్య మరియు రాఘువాచార్య వ్రాసారు. డి. పట్టమ్మాళ్ ఖండ చాపు తాళంలో, త్యాగరాజ స్వామి దేశాది తాళంలో సెంధిల్ నాథన్ చాపు తాళంలో వ్రాసారు.
- స్వర్ణ వెంకటేశ దీక్షితార్ తాళమాలికలో కృతి పల్లవి ఆది తాళంలో, అనుపల్లవి చతురస్ర నడలో, చరణం రెండు పాదాలు తిశ్ర నడలో, మరో రెండు పాదాలు మిశ్రనడలో, మరో రెండుపాదాలు ఖండ నడలో, మరో రెండు పాదాలు సంకీర్ణ నడలో నడుస్తుంది.

**3. ఏ అలంకారికలు ఉపయోగించారో అన్న విషయం తెలుకోవచ్చు:**

- సి. యస్. కృష్ణ స్వామి అయ్య చరణంలో సొల్కట్టు స్వరాన్ని వ్రాసారు. ఎం. డి. రామానాథన్ వ్రాసిన కృతిలో సొల్కట్టు స్వరాన్ని ఉపయోగించారు. పెరియా సామి తోరన్ వ్రాసిన కృతిలో సొల్కట్టు స్వరాన్ని ఉపయోగించారు.
- మంగళం గణపతి గారు రెండు కృతులలో మధ్యమకాల సాహిత్యాన్ని ఉపయోగించారు.
- టి. కృష్ణమాచార్య మరియు రాఘువాచార్య రెండు కృతులకు చిట్టస్వరాన్ని వ్రాసారు.

**4. హంసధ్వని రాగంలో ఏ సంగీత రచనలు వ్రాసారు అన్న విషయం తెలుసుకోవచ్చు:**

- గోవిందాచార్య లక్షణ గీతాన్ని వ్రాసారు.
- మధురై. ఎన్. క్రిష్ణన్ జతి స్వరాన్ని వ్రాసారు.

- రుక్మిణీ శివకుమార్, వీణ శేష అయ్యర్ మధురై శ్రీనివాసన్ మరియు ఆకు మాడుగుల మానంబు చావడి వెంకట సుబ్బయ్యర్ వీరు తన వర్ణాన్ని వ్రాసారు.
- గణపతి సచ్చిదానంద స్వామి వారు కీర్తనలు వ్రాసారు.
- కృతులు 40 మంది వాగ్గేయకారుల దాకా వ్రాసారు.
- పెరియసామి తోరన్ ఈ రాగంలో తిల్లానాను వ్రాసారు.

**5. రాగ ముద్రను ఉపయోగించిన రచనలను గమనించవచ్చు:**

- ముద్దుస్వామి దీక్షితులు “వాతాపి గణపతిం భజే” అనే కృతిలో చరణంలో”హంసధ్వని భూషిత హి రంభం” అని రాగ ముద్రను ఉపయోగించారు.
- కె. రామరాజ్ తెలుగులో వ్రాసిన “హంసధ్వని రసిక రంజనా” అని పల్లవి లో రాగ ముద్రను ఉపయోగించారు.
- లలిత వెంకట్రామన్ గారు “అరుళ్ తార వాణి” అన్న కృతిలో పల్లవిలో “పాడువోమ్ హంసధ్వని” అని ఉపయోగించారు.

  ఇంకా, ఈ రాగంలో ఎక్కువగా తమిళంలో తర్వాత తెలుగు మరియు సంస్కృతంలో రచనలు కనిపిస్తున్నది. మరియు ఈ రాగం 18 వ శతాబ్ధంలో ప్రచారంలో కి వచ్చినప్పటికీ 20 వ శతాబ్ధంలో రచనలు ఎక్కువగా గమనించవచ్చు.

**ముగింపు:** దొరికిన మూలాలను బట్టి హంసధ్వని లో ఎంతమంది వాగ్గేయకారులు వ్రాసారో తెలుసుకోగలిగాము. ఏ సంగీత రచనలు వ్రాసారో ఈ రాగంలో వున్నవి అన్న విషయాన్ని తెలుసుకోగలిగాము. ఈ రాగంలో ఏ దేవతను స్తుతించారు లేక సాంఘిక పరమైన అంశాలు సాహిత్యంలో ఉన్నవి అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు. ఈ రాగంలో గల రచనలను అందులో గల అలంకారికాలను తెలుసుకోగలిగాము. ఈ రాగంలో తాళమాలిక ఉన్నది అన్న విషయాన్ని తెలుకోగలిగాము. ఇదేకాక ఈ పత్రము నుంచి ఎన్నో పరిశీలనలకు దోహదపడుతుంది, ఉదాహరణకు ఈ రచనలను బట్టి త్రయోదశ లక్షణాలను ఈ రాగంలో ఏ విధంగా ఉపయోగించారో అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు. పైన చెప్పబడిన దాన్ని బట్టి సంగీత రచనలు అభ్యాస గానం నుంచి సభాగానం వరుకూ జావళి, పదం తప్ప అన్నీ రచనలను గమనించవచ్చు.

**సూచన పుస్తకాలు:**

1. Vani Venugopal SSUS, Kalady ,Kerala(March, 2023) YALPANAM N VEERAMANI IYER: AN ASTONISHING VAGGEYAKARA AND INCREDIBLE DANCER-RANAV JOURNEL OF FINE ARTS-ISSN-2582-9513

2. డా|| పినాకపాణి (1995) సంగీత సౌరభం (4 volumes)

3. సంగీత సంప్రదాయ ప్రదర్శిని(నవంబర్,1976) వ్రాసిన సుబ్బారామ దీక్షితులు.

4. హేమా రామనాథన్ (2004) గారి రాగలక్షణ సంగ్రహము

5. తచ్చూరు శింగరాచార్యులు & సోదరులు (1906) గారి గాయక సిద్ధాంజనము

6. https://www.karnatik.com

7. https://www.youtube.com/watch?v=Ep54aaW1MtM

8.https://www.thehindu.com/features/metroplus/the-life-of-kovaisubri/article6839088.ece

9. https://guru-guha.blogspot.com/2009/04/dikshitar-kritis-alphabetical-list.html